క్లుప్తంగా

ఆకట్టుకున్న ప్లేవే మెథడ్ స్టాల్



వనపర్తి: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన విద్యా దినోత్సవంలో మదనాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన ప్లేవే మెథడ్ బోధన పద్ధతుల ప్రదర్శన ఆకట్టుకుంది. పురి విప్పిన నెమలిపై వర్ణమాలను రాసి చిన్నారులు ఆసక్తిగా బొమ్మలతో ఆడుకోవటంతో పాటు అక్షరాలు నేర్చుకునేలా ప్రదర్శనకు ఉంచారు.

పోషకాహార కిట్ల పంపిణీ



ఖిల్లాఘనపురం: రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులకు సరఫరా చేసిన న్యూట్రిషన్ కిట్లను మంగళవారం ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సభ్యుడు సామ్యానాయక్, సర్పంచ్ వెంకటరమణ వైద్యాధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్లు ప్రవీణ్, రంజిత్, సహాస్, సిబ్బంది నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల విలువైన డెస్క్ బెంచీలు వితరణ



పాన్‌గల్: విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చింతకుంట ఉన్నత పాఠశాలకు భవాని సంఘం సభ్యులు రూ. 2 లక్షల విలువైన డెస్క్ బెంచీలను మంగళవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల తోడ్పాటు అభినందనీయమన్నారు. బెంచీలు అందజేసిన భవాని సంఘం సభ్యులు శంకరయ్య, నరసింహాగౌడ్, బాలలింగయ్య, శ్రీనివాసరావు, గౌసుద్దీన్, సయ్యద్‌అలీలను పాఠశాల తరఫున ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు.

రాజీవ్‌గాంధీ యూత్ క్విజ్ సన్నాహక సమావేశం



చిన్నంబావి: మండలంలోని ఇందిరా గాంధీ ఆడిటోరియంలో కాంగ్రెస్ నాయకులతో మంగళవారం రాజీవ్‌గాంధీ యూత్ క్విజ్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగినేని అభిలాష్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యువత మేల్కొనే దిశగా హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తితో రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన సేవలను కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ పోటీల్లో 16 నుంచి 35ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరూ పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. యువత పోటీ పరీక్షల్లో, రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని వారి ప్రతిభ చాటాలన్నారు.

అర్హులందరికీ దళితబంధు ఇవ్వాలి

మదనాపురం: మండలంలోని అజ్జకొల్లులో మంగళవారం ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తూ ఇళ్ల, ఇళ్ల స్థలాలు, పింఛన్లు, దళితబంధు కోసం దరఖాస్తులు అర్హుల నుంచి స్వీకరించారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజు, వెంకట్రాములు, చిరంజీవి, మణివర్ధన్, చెన్నయ్య, వెంకటేష్, మన్యం, సత్తన్న, నాగన్న తదితరులు ఉన్నారు.

విద్యుతాఘాతంతో యువకుడికి గాయాలు

అమరచింత: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటికి సెంట్రింగ్ కొడుతున్న సైమన్ అనే భవన కార్మికుడు విద్యుత్ షాక్‌కు గురైన ఘటన మంగళవారం పట్టణంలో చోటు చేసుకొంది. పట్టణానికి చెందిన సైమన్ బీసీ కాలనీలో సురేందర్ నిర్మిస్తున్న ఇంటికి మంగళవారం సెంట్రింగ్ కొట్టడానికి వెళ్లాడు. సెంట్రింగ్ కొడుతుండగా భవనపై భాగం నుంచి వెళ్తున్న 11 కేవీ విద్యుత్ తీగలు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే బాధితుడిని ఆత్మకూర్ ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యసేవల కోసం మహబూబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్‌కు తరలించారు.



వనపర్తిలో..



కేతేపల్లిలో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందిస్తున్న ఉపాధ్యాయులు



పెద్దమందడి జెడ్పీహెచ్‌ఎస్‌లో..

చదువుతోనే ఉన్నత భవిష్యత్

వనపర్తి టౌన్: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాలల పరిధిలోని విద్యార్థులు ప్రభాతభేరి, ర్యాలీలు నిర్వహించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు వివిధ వేషధారణలో సందడి చేశారు.

కార్పొరేట్‌కు దీటుగా..

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 9వ వార్డులోని మైనార్టీ గురుకుల పాఠశాలలో పాఠ్య, నోట్ పుస్తకాలను, ప్లేట్లు, బెడ్‌షీట్లు, కాస్మటిక్స్‌ను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆనంద్‌గౌడ్ ఉన్నారు.

అమరచింత: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందించారు. అంతకుముందు హెచ్‌ఎం బలరాం జాతీయ పతాకం ఎగురవేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఎస్‌ఏ రాజు, కౌన్సిలర్ లెనిన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంగౌడ్, ఎస్‌ఎంసీ చైర్మన్ రవి పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌లో నిర్వహించిన విద్యాదినోత్సవ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. అదేవిధంగా ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్య, నోట్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. అంతకు ముందు విద్యామంత్రి సందేశాన్ని, పాఠశాల ప్రగతి నివేదికలను సీనియర్ ఉపాధ్యాయుడు గోపీనాథ్ చదివి వినించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉమాదేవి ఉపాధ్యాయులు గిరిరాజచారి, మల్లేష్, ఎండీ రఫీ, శ్రీకాంత్, శివయ్య, కురుమూర్తి, సుదర్శన్‌గౌడ్, బాదర్‌పాషా, ఫిజికల్ డైరెక్టర్ కుమార్, నాగరాజు, శాంతన్న, జగదీష్‌బాబు, గోవింద్, సాయిచందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పెబ్బేరు: మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. అనంతరం పెబ్బేరులో మూడు డిజిటల్ ప్యానల్ బోర్డ్‌లను ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్ మేకల సుమతి, సర్పంచ్ గట్టయ్య, ప్రధానోపాధ్యాయులు జయరాములు, వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో నృత్యం చేస్తున్న బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు

పాన్‌గల్: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులచే ర్యాలీలు, జెండా ఆవిష్కరణ నిర్వహించి, విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు.

మదనాపురం: మండలంలోని దుప్పల్లి, తిర్మలాయపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పరిధిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో హెచ్‌ఎం ఆంజనేయులు జాతీయ పతాకం ఎగరవేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శివశంకర్, టీకే శారద, ఉప సర్పంచ్ మనివర్ధన్, ఎస్‌ఎంసీ చైర్మన్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెంకటాపురం ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వరలక్ష్మి, వాణి, కురుమయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అమరచింత జెడ్పీ పాఠశాలలో..

ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య లభిస్తోందని, విద్యార్థులు కష్టపడి చదివి దేశం గర్వించే స్థాయికి ఎదగాలని చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. విద్యార్థులకు దుస్తులు, పాఠ్య, నోట్ బుక్కులు అందజేశారు. విద్యార్థులతో కలిసి హరితహారం ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారుశ్రీను, జెడ్పీటీసీ శివరంజని, వైస్‌ఎంపీపీ కోటేష్, తహసీల్దార్ సింధూజ, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



తెల్లరాళ్లపల్లి పీఎస్‌లో..



పెబ్బేరు పాఠశాలలో..



కొత్తకోటలో..



మంగంపల్లిలో..



శ్రీరంగాపురంలో..

సామాజిక సేవల్లో యువత ముందుండాలి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న నాగరాజ్ గౌడ్, వాకిటి శ్రీహరి

అమరచింత: సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు యువకులతో కలిసి నిరుపేదలను ఆదుకోవడానికి తన తండ్రి కీ.శే. కేశం నరసింహులుగౌడ్ జ్ఞాపకార్థం ఆయన పేరుతో చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నామని టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్ తెలిపారు. పట్టణంలో మంగళవారం కేశం నాగరాజ్‌గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా రెడ్‌క్రాస్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్‌చేసి పుట్టిన రోజును జరుపుకొన్నారు. ఈమేరకు నిర్వహించిన రక్తదాన శిబిరానికి నారాయణపేట డీసీసీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి హాజరయ్యారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

నియోజక వర్గంలో కాంగ్రెస్ బలోపేతం కోసం నిరంతరం మండలాలు, గ్రామాల పర్యటనలు నిర్వహిస్తున్నామని టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి వెల్లడించారు. ఇప్పటికే గ్రామాల్లో నూతన బూత్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించడం, ప్రజల ఇబ్బందులను తెలుసుకోవడంతో పాటు వాటిని పరిష్కరించే వరకు ఆందోళనలు చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి అయ్యూబ్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహులు, మండల, పట్టణ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, సోషల్ మీడియా నియోజక వర్గ ఇన్‌చార్జ్ తౌఫిక్, హన్మంత్‌నాయక్, పోశిరిగారి విష్ణు, శ్యాం, ప్రకాశం, పోతు శ్రీధర్ ఉన్నారు.

డ్రెయినేజీ చివర్లో ఇంకుడు గుంత నిర్మించాలి

పాన్‌గల్: ప్రతి గ్రామంలో డ్రెయినేజీ చివరిన కామన్ ఇంకుడు గుంతను నిర్మించాలని ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రెయినేజీ చివరన కామన్ ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, బాత్‌రూమ్‌లకు వేరు, వేరుగా ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. గతంలో మరుగుదొడ్లు, బాత్‌రూమ్‌లకు కలిపి ఒకే ఇంకుడు గుంతను నిర్మించుకున్నారని, అలా ఉన్న వాటికి వేరు, వేరుగా నిర్మించుకునేలా చూడాలన్నారు. ఈ విషయంలో అలసత్వం వహించే కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీఓ రఘురాములు, ఏపీఓ కుర్మయ్య, పీఆర్ ఏఈ సత్తయ్య పాల్గొన్నారు.

రాగి జావతో ఆరోగ్యం



పాన్‌గల్: మండలంలోని కేతేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం రాగిజావను మండల నోడల్ ఆఫీసర్ శంకరయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులు పోషకాహారం లోపంతో బాధపడొద్దన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాగిజావను అందిస్తుందన్నారు. చాలా గ్రామాల నుంచి విద్యార్థులు ఉదయం వేళల్లో అల్పాహారం తీసుకోకుండా ఖాళీ కడుపుతో వస్తుండటంతో రక్తహీనత, పోషకాహార లోపంతో కనిపించడంతో పాటు తరగతి గదుల్లో నీరసంగా, అనాసక్తిగా కనిపిస్తుండటంతో ఈ సమస్యను నివారించేందుకు ఉదయం విరామం సమయంలో రాగిజావ అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు.

విద్యార్థులకు సన్మానం

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని మనిగిల్ల జెడ్పీహెచ్‌లో పదో తరగతి చదివిన విద్యార్థుల్లో 11మంది విద్యార్థులు టీఎస్‌ఆర్‌జేసీ, ఎంజేఆర్‌జేసీ, మోడల్ కళాశాలలో చేరేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో అర్హత సాధించారు. మంగళవారం 11మంది విద్యార్థులను పాఠశాలలో సన్మానించి ప్రోత్సహించినట్లు హెచ్‌ఎం శంకర్‌గౌడ్ తెలిపారు. రానున్న రోజుల్లో ఉన్నత చదువుల్లో మంచి ఫలితాలు సాధించి గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని హెచ్‌ఎం విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో నాగేశ్వరమ్మ, వెంకటేశ్వర్లుగౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రకళ, శ్రీరాములు, ఎస్‌ఎంసీ చైర్మన్ పద్మజ తదితరులు ఉన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరికలు

వనపర్తి: మండలంలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త శివశంకర్, మహిళా నాయకురాలు జయమ్మ మంగళవారం మంత్రి నిరంజన్‌రెడ్డి పర్యటనలో భాగంగా బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి గులాబీ కండువా కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. రేవల్లి మండలం నాగాపూర్ గ్రామ నాల్గో వార్డు సభ్యుడు టైలర్ మహమూద్ మంత్రి సంక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

విద్యుత్ బకాయిలు చెల్లించండి

ఆత్మకూర్: పట్టణంలోని విద్యుత్ వినియోగదారులు కరెంట్ బకాయిలను చెల్లించాలని ట్రాన్స్‌కో ఎస్ఈ నాగేంద్రకుమార్ కోరారు. పట్టణంలో రూ. కోటి వరకు విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని, ఈవిషయమై బుధవారం ప్రత్యేక తనిఖీల కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. జిల్లాలోని 14 మండలాల ఏఈలు, వంద మంది సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొంటారని, బకాయిలు చెల్లించని వారి సర్వీసులను తొలగిస్తామని స్పష్టం చేశారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు

అమరచింత: మండలంలోని నందిమళ్ల, చంద్రగఢ్, కిష్టంపల్లి, నందిమళ్ల ఎక్స్‌రోడ్, మస్తీపురం గ్రామాల విద్యార్థులకు ఉచితంగా ఆర్టీసీ బస్ పాస్‌లను పాఠశాల వారిగా అందిస్తున్నట్లు గద్వాల డిపో కండక్టర్ రాములు తెలిపారు. మస్తీపురం ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లను హెచ్‌ఎం అగ్రిపకు మంగళవారం అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో పదో తరగతి వరకు చదువుతున్న అమ్మాయిలకు, ఏడో తరగతి వరకు చదువుతున్న అబ్బాయిలకు మాత్రమే ఉచితంగా బస్‌పాస్‌లను అందిస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ అధికారులు ఆయా మండలాల పరిధిలోని పాఠశాలలకు కండక్టర్‌ను పంపడం ద్వారా బస్‌పాస్‌ల దరఖాస్తులను స్వీకరించడం, మళ్లీ బస్‌పాస్‌లను పాఠశాలలకు అందించే వసతిని కల్పించిందన్నారు.

మానసిక రోగులకు వైద్య పరీక్షలు

పాన్‌గల్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మానసిక రోగులకు మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ అంబుజా వైద్య పరీక్షలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి దాదాపుగా 17 మంది మానసిక రోగులకు వైద్య పరీక్షల నిర్వహించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడి చదవాలి

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని నాగసానిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం సర్పంచ్ ఆంజనేయులు పాఠ్యపుస్తకాలను అందజేశారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారంగా రాగి జావ అందజేశారు. పాఠశాలకు ఉత్తమ సేవలు అధించిన ఎస్‌ఎంసీ చైర్మన్ విష్ణువర్ధన్‌నాయుడుకు సన్మానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు చిన్నరాములు, ప్రదీప్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ సుజాత, కార్యదర్శి జీవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతంతో విద్యాభివృద్ధి

వీపనగండ్ల: గ్రామీణ ప్రాంతాల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు అన్ని వసతులు సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పుల్గర్‌చర్ల, రంగవరం, వీపనగండ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా రూ.లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడంతో పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. పుల్గర్‌చర్ల నుంచి శ్రీరంగపూర్ వరకు నిర్మించనున్న డబుల్ బీటీ రోడ్డు పనులకు, రంగవరంలో రూ.20లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనానికి భూమిపూజ చేసి గ్రామంలో మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ పాఠశాలలో రూ.42.5 లక్షలతో చేపట్టిన పనులకు సంబంధించిన వాటిని ప్రారంభించారు. అలాగే బాలికల ఉన్నత పాఠశాల కోసం రూ.51.74 లక్షలతో నిర్మించే పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్‌రావు, ఎత్తం కృష్ణయ్య, సింగిల్ విండో చైర్మన్ రామన్‌గౌడ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, సర్పంచ్‌లు వేముల జయసుధ, ఎద్దుల అరుణమ్మ, మోజర్ల రామేశ్వర్‌రావు పాల్గొన్నారు.



రంగవరంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వద్దు

గోపాల్‌పేట: రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలు, విద్యార్థులు, రైతులకు సంబంధించిన అన్ని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్‌తో కలిసి ఉమ్మడి గోపాల్‌పేట మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా గోపాల్‌పేట జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన ఆయన ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చదువుకునే 27 మంది విద్యార్థులకు సింగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సైకిళ్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించారు. పాఠశాలకు ప్రహరీ, నీటి సమస్య ఉందని విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా.. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కేశంపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, రేవల్లి మండలంలో రూ. 8.89 లక్షలు, నాగపూర్‌లో రూ.25.97 లక్షలతో పునరుద్ధరణ చేసిన పాఠశాలలు, రేవల్లి మండల కేంద్రంలో రూ. 29.57 లక్షలతో మన ఊరు మనబడి కింద మౌలిక వసతులు కల్పించిన పాఠశాలలను, నాగపూర్‌లోనే నూతనంగా రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని, వ్యాపార సముదాయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, డీఈ గోవిందరాజులు, పీఏసీఎస్ చైర్మన్ రఘు, తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రీషన్ కిట్ల పంపిణీ

గోపాల్‌పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు మంత్రి నిరంజన్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందులాల్‌తో కలిసి న్యూట్రీషన్ కిట్లు పంపిణీ చేశారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లికి చెందిన గొంది వెంకట్‌రెడ్డి రెండు నెలల క్రితం ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి ఖర్చుల కోసం మంత్రి నిరంజన్‌రెడ్డి సొంతంగా మంగళవారం రూ.50వేలు ఆర్థికసాయం అందించారు. సర్పంచ్ సిద్ధయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్ హైదరాబాద్‌లో బాధితుడిని పరామర్శించి మంత్రి పంపించిన నగదును కుటుంబ సభ్యులకు అందించారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు మూర్తి, వెంకటయ్య పాల్గొన్నారు.

పెబ్బేరు: పట్టణ కేంద్రంతో పాటు తోమాలపల్లిలో బాధిత కుటుంబ సభ్యులకు మేఘారెడ్డి యువసేన సభ్యులు, బీఎస్పీ నాయకులు ఆర్థికసాయం అందజేశారు. పట్టణంలోని వీరపాగ అంజనేయులు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు బీఎస్పీ నాయకులు రూ.5 వేలు, తోమాలపల్లిలో చింతకుంట చెన్నయ్య కుటుంబానికి రూ.10 వేలు, గుడిసె అబ్దుల్లా కుటుంబానికి రూ. 5వేలు మేఘారెడ్డి యువసేన సభ్యులు అందించారు. కార్యక్రమంలో రంగన్న, రమేష్, శివ, ఉమేష్‌గౌడ్, శ్రీనివాసులు, మాసన్న, రాములు, వెంకటేష్, శాంతన్న, ఘనపురం కృష్ణయ్య, ఎల్లస్వామి పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న సర్పంచ్ తదితరులు

రైతులను ఆదుకోవాలి

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని రంగసముద్రం ఆయకట్టు కింద రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్‌యాదవ్ కోరారు. మంగళవారం ఆయన రంగసముద్రం వద్ద రైతులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 గ్రామాలకు తాగు, సాగు నీటి అవసరాలు తీర్చాల్సిన రంగసముద్రం నీరు వృథాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో ఆగ్రహించిన రైతులు రంగసముద్రం తూముల వద్ద నిరసన చేపట్టారు. గతేడాది కురిసిన వర్షాలకు కాలువలు తెగి పోవడం, కాల్వల్లో మట్టి కుప్పలు ఏర్పడడంతో నీరు ముందుకు రావడం లేదని తహసీల్దార్ మురళి, ఎస్ఈ సత్యశీలారెడ్డి, డీఈ కిరణ్‌కుమార్‌కు రైతులు వివరించారు.